Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

శుక్రవారం
9 ఆగస్టు 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 96
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar

# సాగర్ గేట్లన్నీ ఓపెన్



- 26గేట్లు ఎత్తి 4లక్షల క్యూసెక్కుల విడుదల
- ప్రస్తుతం 3.74 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- కదలి దిశగా గోదావరి, కృష్ణమ్మ పరుగులు
- సముద్రంలో కలిసిన 1,756 టీఎంసీలు

వివరాలు 3లో..



## 'కొత్త రేషన్‌కార్డుల'పై సబ్ కమిటీ

**శుభ తెలంగాణ హైదరాబాద్**

కొత్త రేషన్‌కార్డుల జారీకి సంబంధించి అర్హతలు, విధి విధానాల రూపకల్పనకు ముగ్గురు మంత్రులతో క్యాబినెట్ సబ్‌కమిటీ నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీకి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా ఉన్నారు.



## ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయింది

- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

# హైదరాబాద్‌లో చార్లెస్ స్క్వాబ్



- ఆర్థిక సేవల బహుళ జాతి సంస్థ
- భారత్‌లో నెలకొల్పే తొలి కేంద్రం
- డాలస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల చర్చలు
- స్థానికంగా ఉన్న గాంధీజీ విగ్రహానికి ముఖ్యమంత్రి నివాళి
- మహాత్మాగాంధీ విగ్రహానికి రేవంత్ నివాళులు
- కాలిఫోర్నియాలో సీఎంకు ఎన్నారైల ఘనస్వాగతం

**శుభ తెలంగాణ హైదరాబాద్**

ఆర్థికపరమైన సేవల్లో పేరొందిన అమెరికా బహుళ జాతి సంస్థ చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా పర్యటనలో భాగంగా డాల్‌సలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా చర్చలు జరిపారు. - మిగతా3లో

## ఏది అబద్ధం?

- పంచాయతీలకు కేంద్రమిచ్చిన నిధులు మళ్లించడమా?
- 9నెలల పాలనల్లో 9పైసలు కూడా ఇవ్వకపోవడమా?
- మంత్రి సీతక్కను ప్రశ్నించిన హరీశ్‌రావు



**శుభ తెలంగాణ హైదరాబాద్**

"మేం చెబుతున్నదాంట్లో ఏది అబద్ధం? కాంగ్రెస్ 9 నెలల పాలనలో పంచాయతీలకు 9 పైసలు కూడా ఇవ్వలేదని చెప్పడమా? కేంద్రం విడుదల చేసిన నిధులు ప్రభుత్వం దారి మళ్లించడమా?" అంటూ మంత్రి సీతక్కను మాజీమంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రశ్నించారు. మేం అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క పేర్కొనడం తగదని, ఈ ప్రభుత్వం వాస్తవాలు గుర్తించి.. సమస్యలు పరిష్కరించకపోగా ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. - మిగతా3లో

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్

- హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి మల్టీ నేషనల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి
- వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- మారిన కాలానికి అనుగుణంగా విద్యుత్ సిబ్బంది సేవలు పెరగాలి
- విద్యుత్ శాఖ సేవా దృక్పథంతో పనిచేస్తుంది..



**శుభ తెలంగాణ హైదరాబాద్**

హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్‌తో పాటు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. సమావేశం ముగిసిన అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.

ఫార్మా, బయోటెక్, ఇతర సర్వీస్ రంగాల్లో హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి మల్టీ నేషనల్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ నగరంలో వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన విద్యుత్‌ను సరఫరా చేయాలని - మిగతా3లో



## వయనాడ్‌కు ప్రధాని మోదీ..!

- వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణం
- శనివారం ఆ యా గ్రామాల్లో పర్యటించనున్న ప్రధాని
- ఇప్పటికే వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించిన పలువురి ఎంపీలు
- ఈ పర్యటన అనంతరం జాతీయ విపత్తుగా ప్రధాని మోదీ ప్రకటించే అవకాశముందని ఓ చర్చ

## భారీగా పెరగనున్న మద్యం ధరలు



- గడిచిన పదేళ్లలో ఏ ఏడుకాయేడు రికార్డులను తిరగరాస్తున్నాయి.
- . ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేనంతగా అమ్మకాలు సాగుతున్నాయి
- దేశంలోనే తెలంగాణ మద్యం అమ్మకాల్లో రెండో స్థానంలో నిలిచింది
- ఎక్సైజ్ శాఖకు టార్గెట్ విధించి మరీ మద్యం అమ్మకాలు సాగించింది
- ఇక మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను భారీగా పెంచింది

# లోక్‌సభలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు



ఇండియా కూటమి పక్షాల నిరసన మధ్య కేంద్రప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించలేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కిరణ్ రిజిజు సభలో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అందిరకీ ఒకేలా ఉండాలన్నారు. మతాలవారీ న్యాయం ఉండదన్నారు. ఈ బిల్లు ద్వారా ఎవరి హక్కులను హరించడంలేదని, ముస్లిం సమాజంలో అందరికీ హక్కులు కల్పించే ఉద్దేశంతో ఈ సవరణ బిల్లు తీసుకొస్తున్నామన్నారు. బిల్లుపై సంప్రదింపులు చేయకుండా.. ఏకపక్షంగా తీసుకొచ్చారని విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2014 తర్వాత వక్ఫ్ బోర్డు చట్టంపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించామని, ఎంతోమంది ప్రజలతో మాట్లాడి.. వారి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. అనేకమంది ముస్లిం పెద్దలు, ముస్లిం సంస్థలను కలిసి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా బిల్లు తీసుకొచ్చినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ప్రజల అభిప్రాయాలు స్వీకరించామన్నారు. ఎవరిని సంప్రదించకుండా బిల్లు తీసుకొచ్చామనడం సరికాదన్నారు.

**మాఫియాల నాయకత్వంలో..**

వక్ఫ్‌బోర్డుల పేరుతో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఎందరో ముస్లింలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. మాఫియా నాయకత్వంలో వక్ఫ్‌బోర్డులు నడుస్తున్నాయని చెప్పారని, వాళ్లపేర్లు తాను సభలో చెప్పడం సమంజసం కాదన్నారు. ఎందరో సామాన్య ప్రజలతో మాట్లాడిన తర్వాత వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఢిల్లీ, పాట్నా, లక్నో, జమ్ము-కశ్మీర్‌లో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఏపీ, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్.. ఇలా అన్ని రాష్ట్రాల నుంచి ముస్లిం సంస్థల ప్రతినిధులు వచ్చి వక్ఫ్‌బోర్డులో అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదులు చేశారని, వక్ఫ్‌బోర్డును కాపాడటంతో పాటు ఇప్పటివరకు అవకాశాలు పొందని ముస్లిం సమాజం అవకాశాలు పొందే విధంగా సవరణలు తీసుకొస్తున్నట్లు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

**రాజకీయం వద్దు..**

వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉందని.. ఈ విషయంలో విపక్షాలు రాజకీయం చేయవద్దని కిరణ్ రిజిజు కోరారు. ఈబిల్లును వ్యతిరేకించే వ్యక్తులను ముస్లిం సమాజం క్షమించదన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే వ్యక్తులను సామాన్య ముస్లింలు ఎప్పటికీ గుర్తించుకుంటారని తెలిపారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం కొన్ని పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించడం సరికాదన్నారు. ప్రతి సభ్యుడు ఈ బిల్లుకు మద్దతు తెలిపాలని కిరణ్ రిజిజు కోరారు.

# వయనాడ్‌కు ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,** ఆగస్ట్ 08: ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కేరళలో వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్ట్ 10వ తేదీన.. అంటే శనివారం ఆ యా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పునరావాస కేంద్రాలను సైతం ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శించనున్నారు.

**జాతీయ విపత్తుగా ప్రకటించాలని..**

వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపీలు విజ్ఞప్తి చేసిన విషయం విధితమే. అలాంటి వేళ ప్రధాని మోదీ వయనాడ్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన అనంతరం జాతీయ విపత్తుగా ప్రధాని మోదీ ప్రకటించే అవకాశముందని ఓ చర్చ సైతం తాజాగా ఊపందుకుంది.

**417కు చేరిన మృతులు..**

వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే వందలాది మంది గల్లంతయ్యారు. వారి కోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న సంగతి తెలిసిందే.

**లోక్‌సభలో జీరో అవర్‌లో...**


మరోవైపు బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో వయనాడు అంశంపై వాడి వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. వయనాడ్ ప్రజలకు నష్ట పరిహారం ప్రకటించాలని మోదీ ప్రభుత్వాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఈ విపత్తు సంభవించిన ప్రాంతాల్లో తాను పర్యటించానన్నారు. ఈ విపత్తులో మొత్తం కుటుంబం కుటుంబమే తుడుచు పెట్టుకుని పోయిందన్నారు. ఇక కొన్ని చోట్ల అయితే కుటుంబంలో ఒక్కరు మాత్రమే మిగిలారని చెప్పారు. అదీ కూడా ఇంట్లో పెద్ద వారు లేకుంటే చిన్నారుల్లో ఒక్కరే మిగిలి ఉన్నారని... ఇటువంటి ఘటనలు వయనాడ్ జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా వివరించారు.

**పర్యటించిన ప్రియాంక, రాహుల్...**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ ఇటీవల వయనాడ్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల కీలక ప్రకటన చేశారు. భారీ వర్షాలు, వరదలపై కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించామని చెప్పారు. కానీ కేరళ ప్రభుత్వం తమ హెచ్చరికలను బేఖాతరు చేసిందన్నారు. దీనిపై కేరళ సీఎం పినరయి రవి స్పందించారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. ఆ క్రమంలో హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేరళ సీఎం పినరయి రవి ఖండించారు.

# బయో బిటుమెన్ మిశ్రమంతో రోడ్లు..

## వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ!



రోడ్ల నిర్మాణంలో 35శాతం వరకు బయో బిటుమెన్ మిశ్ర యం ఉపయోగించనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. దాంతో ప్రభుత్వం రూ.10వేలకోట్ల వరకు ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. పెట్రోలియం ఆధారిత బిటుమెన్‌లో 35శాతం వరకు లిగ్నిన్‌ను కలిపేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందని.. ఇందులో ఎక్కువ భాగం ఇతరదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. బిటుమెన్ అనేది ముడి చమురు నుంచి వెలువడిన నల్లటి పదార్థం. రోడ్లతో పాటు పైకప్పులను నిర్మించేందుకు విస్తృతంగా ఉపయోగిస్తారు. రాజ్యసభలో ఓ ప్రశ్నకు గడ్కరీ సమాధానం ఇస్తూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ భారత్‌ది అని తెలిపారు. 90శాతం వరకు బిటుమెన్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. 2023-24లో 88 లక్షల టన్నుల వినియోగం ఉందని.. 2024-25లో 50శాతం వరకు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. వార్షిక దిగుమతి నుంచి రూ.25వేల నుంచి రూ.30వేల కోట్లు ఉంటుందని చెప్పారు. రైతులు ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడంతో పాటు ఇంధన ఉత్పత్తిదారులుగా మారుతున్నారని తెలిపారు. సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (%జ==×%), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం డెహ్రాడన్ వరిగడ్డి నుంచి బయో బిట్‌మిట్‌ను అభివృద్ధి చేశాయని చెప్పారు. వరిగడ్డిని దహనం చేస్తుండడంతో ఢిల్లీలో వాయు కాలుష్యం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. టన్ను వరిగడ్డి పొట్టు నుంచి 30శాతం వరకు బయో బిటుమెన్, 350 కిలోల బయో గ్యాస్ వస్తుందన్నారు. బయో బిటుమెన్‌ను తారుగా మార్చడం విజయవంతమైందన్నారు. దాంతో రూ.10వేలకోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. పేటెంట్ కోసం ఇప్పటికే దరఖాస్తును సమర్పించామన్నారు. పెట్రోలియం ఆధారిత తారు కిలో రూ.50 పలుకుతుందన్నారు. బయో మాస్‌తో తయారు చేసిన బిటుమెన్ ధర కిలో రూ.40కే వస్తుందన్నారు. పానిపట్‌లో వరి గడ్డితో రోజుకు లక్ష లీటర్ల ఇథనాల్‌ను తయారు చేసే ప్రాజెక్ట్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఉందని తెలిపారు. రోజుకు 150 టన్నుల బయో బిటుమెన్, సంవత్సరానికి 88వేల టన్నుల బయో ఏవియేషన్ ఇంధనం సైతం తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మనకు 450 ప్రాజెక్టులు ఉన్నాయని.. గడ్డిని బయో సీఎన్‌జీగా మారుతున్నామని.. లిగ్నిన్‌ను సైతం పొందుతున్నామన్నారు. ఈ 450 ప్రాజెక్టులు హర్యానా, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయని.. ఇక్కడ బయోమాస్ (స్టబుల్) బయో-సీఎన్‌జీగా మారుస్తుందని.. లిగ్నిన్ లభిస్తుందన్నారు. దాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్డర్లు సైతం ఇస్తున్నామన్నారు. దిగుమతులను తగ్గించడంతో పాటు వాయు కాలుష్య సమస్యను సైతం పరిష్కరించబోతుందన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చాలా పర్యావరణ అనుకూల నిర్ణయాలు తీసుకుందని.. ఫ్లై యాష్‌ని సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## పుణేలో 73కు పెరిగిన జికా వైరస్ కేసులు

**ఈరోజు 7 కేసులు నమోదు**

**జికా వైరస్ సోకిన వారిలో 26 మంది గర్భిణిలు**

**జికా వైరస్ సోకిన వారిలో నలుగురు మృతి!**

మహారాష్ట్రలోని పుణేలో జికా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. ఈరోజు కొత్తగా మరో ఏడు కేసులు నమోదయ్యాయి. దీంతో పుణేలో కేసుల సంఖ్య 73కు చేరుకున్నాయి. నివేదికల ప్రకారం... ఇప్పటి వరకు నలుగురు మరణించారు. అయితే, మృతుల అసలు కారణాలపై ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉంది. జికా సోకిన వారిలో 26 మంది గర్భిణులు ఉన్నారు. ఈ వైరస్ సోకిన వారిలో మిగిలిన వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. మృతి చెందిన నలుగురు రోగులు 68 నుంచి 78 ఏళ్ల వయస్కులు. “66 కేసులలో (నిన్నటి వరకు నమోదైన కేసులు) నాలుగు మరణాలు ఉన్నాయి. అయితే ఈ మరణాలు జికా వల్ల కాకపోవచ్చు. ఈ రోగులు ఇతర సమస్యల వల్ల కూడా బాధపడుతున్నారు. వారు వృద్ధులు” అని ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మరణాలకు అసలు కారణంపై పూర్తి వివరాల కోసం పుణే మున్సిపల్ కార్పోరేషన్ ఆరోగ్య విభాగం నివేదికలను మహారాష్ట్ర ప్రభుత్వం డెత్ ఆడిట్ కమిటీకి పంపించింది. పుణేలో ఈ ఏడాది జూన్ 20న తొలి జికా వైరస్ కేసు నమోదైంది. ఎరండ్వానే ప్రాంతంలో 46 ఏళ్ల డాక్టర్, అతని 15 ఏళ్ల కూతురుకు పాజిటివ్ వచ్చింది.

## ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయింది



ప్రపంచమంతా గందరగోళంలో ఉందని.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అత్యంత హింసాత్మక దశ అని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. ఢిల్లీలో భారత వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఫిక్కీ) ఆధ్వర్యంలో సైనిక మందుగుండు సామగ్రిపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచ భౌగోలిక రాజకీయ వాతావరణం మారుతున్న స్థితిలో ఉందన్నారు. రెండు యుద్ధాల కారణంగా ప్రపంచ భద్రతా వాతావరణం మారిపోయిందన్నారు. మనం చుట్టూ చూసిన సమయంలో ప్రపంచం కల్లోలం ఉందని కనిపిస్తుందన్నారు. లిబియా, సిరియా, యెమెన్, అర్మేనియాలో యుద్ధాలు కొంతకాలంగా శాంతించిందన్నారు. కానీ, శాశ్వత శాంతి ఇప్పటికీ అస్పష్టంగా ఉందన్నారు. మయన్మార్, సూడాన్, కాంగోలో విభేదాలు ఉన్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న హింసాకాండ రక్షణ సామాగ్రితో సహా ప్రపంచ సరఫరా గొలుసులను ప్రభావితం చేసింది. ఈ పరిణామం భారత్‌కు కూడా ఒక అవకాశమన్నారు. బంగ్లాదేశ్‌లో ఇటీవలి రాజకీయ సంక్షోభం నేపథ్యంలో భారతదేశ సరిహద్దు పరిస్థితులపై స్పందించారు. భారతదేశానికి భద్రతా సవాళ్లు ఉన్నాయని.. జమ్మూ కశ్మీర్‌లో పాక్.. చైనాతో చాలాకాలంగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం ఇప్పటికీ కొలిక్కి రాలేదన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. దాంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో పాటు దేశాన్ని విడిచి వదిలివెళ్లాల్సి వచ్చింది. వేలాది మంది నిరసనకారులు ఆమె నివాసంలోకి చొరబడి ధ్వంసం చేశారు. పార్టీ కార్యాలయాలకు సైతం నిప్పుపెట్టి సంబరాలు చేసుకున్నారు. నోబెల్ పురస్కారం గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానున్నది.

## ఇది ముస్లింల మేలు కోరే సర్కార్ కాదు..! వక్ఫ్ బిల్లుపై చంద్రశేఖర్ ఆజాద్




వక్ఫ్ బిల్లుపై ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరాం) ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ మోదీ సర్కార్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. అసలు మోదీ ప్రభుత్వం ముస్లింల మేలు కోరే ప్రభుత్వమేనా అనేది మనం ఆలోచించాలని అన్నారు. ముస్లింల ప్రయోజనాల కోసం వారు ఏ చట్టాన్ని అయినా రూపొందించారా అని ప్రశ్నించారు. ముస్లింల మేలు కోసం ఏ ఒక్క పథకమైనా తీసుకొచ్చారా అని నిలదీశారు. ఈ ప్రభుత్వం మౌలానా ఆజాద్ స్కాలర్‌షిప్‌ను రద్దు చేసింది. మదర్సాలకు నిధులను నిలిపివేసిందని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ముస్లింల మేలు కోరే ప్రభుత్వం కాదని ఆజాద్ స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని విస్మరించి వారు ఎలా ముందుకెళతారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. మీరు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే తాము ఎట్టిపరిస్థితుల్లో మౌనంగా కూర్చోబోమని హెచ్చరించారు. ప్రభుత్వానికి మెజారిటీ ఉందని, వారు బిల్లులను ఆమోదించుకున్నా తాము అడ్డుకోలేమని చెప్పారు. అయితే ఏదైనా తప్పు జరిగితే తాము గళమెత్తుతామని స్పష్టం చేశారు. మీరు ముస్లింలను బలహీనపరచాలని కోరుకుంటున్నారని, ఇప్పటికే దేశ విభజనతో మనం అనర్థాలను చవిచూశామని చెప్పారు. హిందూ ముస్లింలపై తాను రాజకీయాలు చేయాలనుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా అంశాల వారీగా రాజకీయాలు ఉండాలని చెప్పారు.

## షేక్ హసీనా భారత్‌ను ఎప్పుడు వీడుతారో చెప్పలేం



బంగ్లాదేశ్ లో ఇప్పటికీ కల్లోలం సద్దుమణగలేదు. దేశంలో ఇంకా హింసాకాండ కొనసాగుతోంది. తాజా పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలే భారత్ కు ముఖ్యమని వెల్లడించింది. బంగ్లదేశ్ లో మైనారిటీ వర్గాలపై దాడుల ఘటనలను గమనిస్తున్నామని తెలిపింది. బంగ్లాదేశ్ లోని భారతీయుల భద్రతపై అధికారులను సంప్రదిస్తున్నామని విదేశాంగ శాఖ పేర్కొంది. పొరుగుదేశంలో శాంతిభద్రతల పునరుద్ధరణ త్వరగా జరగాలని ఆశిస్తున్నామని తెలిపింది. బంగ్లాదేశ్ లో ఇప్పటికీ ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఇది ఆందోళన కలిగించే అంశమని వెల్లడించింది. ఇక, ప్రధాని పదవికి రాజీనామా చేసి ఢాకా నుంచి భారత్ వచ్చిన షేక్ హసీనా ఎప్పుడు భారత్ ను వీడుతారనేది చెప్పలేమని, షేక్ హసీనా భవిష్యత్ ప్రణాళిక గురించి తెలియదని విదేశాంగ శాఖ వివరించింది.

## మహారాష్ట్ర, హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే వక్ఫ్ బిల్లు : గౌరవ్ గగోయ్

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో గురువారం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మతపరమైన అంశాలు చాలా సున్నితమైనవని, వీటికి సంబంధించిన వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలు తగవని తాము ప్రభుత్వానికి సూచిస్తామని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గగోయ్ పేర్కొన్నారు. కానీ ప్రభుత్వ తీరు చూస్తుంటే కాషాయ పాలకులకు ఏ ఒక్కరి సంక్షేమం పట్టదని ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే రాజకీయాలపై ఫోకస్ పెట్టిందని అర్థమవుతున్నదని గగోయ్ ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు, 2024ను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. కాగా, ఈ బిల్లును రాజ్యాంగంపై దాడిగా కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ అభివర్ణించారు. ఈ సవరణ బిల్లు ద్వారా వక్ఫ్ గవర్నింగ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను కూడా సభ్యులుగా చేర్చే నిబంధనను తీసుకొస్తున్నారని అన్నారు.

# హైదరాబాద్‌లో చార్లెస్ స్క్వాబ్

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కంపెనీ భారత్‌లో తన తొలి కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ప్రకటించింది. సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు మార్గదర్శనం చేస్తామన్నారు. కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలో హైదరాబాద్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




**బుద్ధదేవ్ మృతికి సీఎం సంతాపం**

పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, సీపీఎం నేత బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా, ఐదు దశాబ్దాలు సుదీర్ఘ ప్రజాసేవలో గడిపిన బుద్ధదేవ్ సేవలు మరువలేనివన్నారు. నిజాయతీకి మారుపేరుగా నిలిచిన భట్టాచార్య మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, సీపీఎం కార్యకర్తలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మహాత్ముడికి సీఎం నివాళులు**

సీఎం రేవంత్‌రెడ్డి గురువారం డాల్‌సలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. మంత్రివర్గ సహచరులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా ఉన్నారు. సీఎం నేతృత్వంలోని బృందం గురువారం రాత్రి కాలిఫోర్నియా చేరుకోగా.. విమానాశ్రయంలో స్థానిక ఎన్నారైలు ఘనంగా స్వాగతం పలికారు.

**రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరేమీ లేదు: జయేశ్ రంజన్**

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమెరికా పర్యటన విజయవంతంగా సాగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు వీడియో సందేశం పంపారు. అమెరికా పర్యటనలో ప్రతి పెట్టుబడి వెనక రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరో అంశమే లేదన్నారు. పెట్టుబడులు కచ్చితంగా వస్తాయన్న పారిశ్రామికవేత్తలతోనే తాము సమావేశం అవుతున్నామని, ఆషామాషీగా భావించడం లేదని తెలిపారు. ప్రతి సమావేశాన్ని సీఎం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని వివరించారు. అమెరికా పర్యటనలో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీ సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడిదన్న కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో.. తమ పర్యటన గురించి జయేశ్ రంజన్ వీడియో సందేశం పంపారు. ఇక ప్రపంచబ్యాంకు అధ్యక్షుడితో జరిగిన సమావేశం విజయవంతమైందని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కూడా వీడియో సందేశం పంపారు.

**ఆదివాసీలకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు**

హైదరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్ర జ్యోతి): అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని (ఆగస్టు 9) పురస్కరించుకొని గిరిజనులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మూలవాసులుగా, అమ్మలాంటి అడవికి తోడుండే భూమిపుత్రులుగా ఆదివాసులు నిలుస్తారని, వాళ్ల కల్మషం లేని అనుబంధాలకు ప్రతీకలని అభినందించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ గురువారం విడుదల చేసిన సందేశంలో పేర్కొన్నారు. గిరిజన సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ. 17,056 కోట్లు కేటాయించామని తెలిపారు. ప్రతి గిరిజన గూడానికి రోడ్లు, విద్యుత్, వైద్యం, విద్య వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# ఖమ్మం జిల్లా డెంగ్యూ విజృంభణ

**ఖమ్మం, శుభ తెలంగాణ :** ఖమ్మం జిల్లాలో డెంగీ కేసుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. డెంగీ వ్యాప్తితో రాష్ట్రంలోని ఐదు జిల్లాలు హైరిస్క్ జోన్లో ఉన్నట్లు గుర్తించగా.. జాబితాలో ఖమ్మం జిల్లా పేరు సైతం ఉండటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఉన్నతాధికారుల సూచనలతో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా జ్వరాలు జనాన్ని మంచాన పడేస్తున్నాయి. కాగా డెంగీ కేసుల నమోదు మాత్రం గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇటీవల రోజుల తరబడి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో నివాస ప్రాంతాలు మురుగు నీరుతో నిండిపోయాయి. దీంతో దోమల వ్యాప్తి బాగా పెరిగిపోయింది. ఈ ఫలితంగానే ప్రజలు డెంగీ బారిన పడుతున్నారుజ్వరాలతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రితో పాటు జిల్లాలో రెండు ఏరియా ఆస్పత్రులు, నాలుగు సీహెచ్ సీలు, 26 పీహెచ్సీలు, 224 సబ్సెంటర్లు, 161 పల్లె దవాఖానాలు ఉన్నాయి. జ్వరాలతో బాధపడుతూ వచ్చిన వారితో ఇవన్నీ కిటకిటలాడుతున్నాయి. మరికొందరు ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా క్యూ కడుతున్నారు. డెంగీతో పాటు మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు కూడా విజృంభిస్తుండడంతో వైద్య ఆరోగ్యశాఖ ర్యాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో డెంగీ కేసులు నమోదైనా వెంటనే అదుపులోకి వస్తున్నాయి.వర్షాకాల సీజన్లో ఏటా జిల్లాను డెంగీ వణికిస్తోంది. ఈ ఏడాది జూలై నుంచి డెంగీతో బాధపడు తున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తుండడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. 2021లో 944 మందికి, 2022 ఏడాదిలో 711 మందికి, 2023లో 530 మందికి అధికారిక లెక్కల ప్రకారం డెంగీ సోకింది. అయితే ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారు ఇంకా ఎక్కువ మందే ఉంటారని అంచనా. ఈ గణాంకాల ఆధారంగా గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాలపై వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించి స్థానికులకు అవగాహన కల్పించడమే కాక వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది.ఈ ఏడాది జిల్లాలో డెంగీ కేసులు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి.




జిల్లాలో ఇప్పటి వరకు 12,621 మంది నుంచి శాంపిళ్లు సేకరించగా.. 306 కేసులు నమోదయ్యాయి. సీజన్తో సంబంధం లేకుండా జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్లో కూడా నెలకు 30 నుంచి 40 కేసులు నమోదవడం గమనార్హం. మే, జూన్లో కాస్త తగ్గినా జూలైలో మళ్లీ కేసుల సంఖ్య పెరిగింది. జూలైలో 109 కేసులు నమోదయ్యాయి.డెంగీ కేసుల విషయంలో జిల్లా హైరిస్క్ జోన్లో ఉండడంతో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండో స్థానంలో ఖమ్మం జిల్లా నిలవడం ఆందోళన కలిగిస్తోంది. ఈసారి అత్యధికంగా తెలంగాణాలో అత్యధికంగా కేసులు నమోదవుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్రంలో హైరిస్క్ ప్రాంతాలను గుర్తించారు.ఇందులో ఖమ్మం జిల్లా కూడా ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. కొన్నేళ్లుగా నమోదైన డెంగీ కేసుల ఆధారంగా హైరిస్క్ జోన్లను గుర్తించి పరీక్షలు పెంచడంతో పాటు తరచుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 1వ తేదీనే ఆరు కేసులు నమోద య్యాయి. ఏటా జూలై నుంచి అక్టోబర్ వరకు జిల్లాలో ఎక్కువ కేసులు నమోదవుతుండగా ఈ ఏడాది జనవరి నుంచే డెంగీ పంజా విసిరింది.తాజా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే కేవలం వైద్య ఆరోగ్య శాఖ స్పందిస్తేనే సరిపోదు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే డెంగీ వ్యాప్తిని అరికట్టడం సాధ్యమవుతుంది. ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి సంస్థలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా చూడాలి. ఫ్రైడే-డ్రైడే వంటి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరముంది. అటు వైద్య, ఆరోగ్య శాఖతో పాటు ఇతర శాఖలు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తిస్తూ ప్రజల్లో కూడా అవగాహన కల్పిస్తే డెంగీ బారిన పడకుండా కాపాడినట్లవుతుంది.

## ఏది అబద్ధం?

-మొదటిపేజీ తరువాయి

ఈ ప్రభుత్వంలో పంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుధ్య నిర్వహణ కష్టంగా మారిందని ఉన్నమాటంటే ఉలికిపాటు ఎందుకు? అని గురువారం ఒక ప్రకటనలో ఆయన నిలదీశారు. పారిశుధ్య లోపం కారణంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలి.. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. పంచాయతీ కార్మికులకు రెండునెలల జీతాలివ్వాలి.. జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు 8నెలల గౌరవ వేతనాలివ్వలేదు. మాజీ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులకోసం చలో సచివాలయానికి పిలుపునిస్తే ప్రభుత్వం వారిని పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించిందని ఆరోపించారు. ఉపాధిహామీ, హెల్త్ మిషన్‌వంటి పథకాలకు కేంద్రం నుంచి వచ్చిన రూ.2100 కోట్లు గ్రామాలకు ఇవ్వకుండా ప్రభుత్వం దారిమళ్లించిందని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.500 కోట్లను పంచాయతీలకు ఇవ్వకుండా ఆపలేదా? మంత్రి సమాధానం చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## భారీగా పెరగనున్న మద్యం ధరలు

హైదరాబాద్

తెలంగాణలో మద్యం అమ్మకాలు గడిచిన పదేళ్లలో ఏ ఏడుకాయేడు రికార్డులను తిరగరాస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేనంతగా అమ్మకాలు సాగుతున్నాయి. దేశంలోనే తెలంగాణ మద్యం అమ్మకాల్లో రెండో స్థానంలో నిలిచింది అంటే ఏమేరకు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. దీంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చుకుంది. జనంతో వీలైనంత ఎక్కువ మద్యం తాగించేందుకు బెల్టు షాపులను ప్రోత్సహించింది. ఎక్సైజ్ శాఖకు టార్గెట్ విధించి మరీ మద్యం అమ్మకాలు సాగించింది. ఇక మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను భారీగా పెంచింది. మూడు నాలుగుసార్లు మద్యం ధరలను కూడా పెంచింది. ఇలా మద్యంతో కోట్ల రూపాయలు ఖజానాకు కూడబెట్టింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కూడా అదే బాటలో పయనిస్తోంది. తాము అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులు ఎత్తేస్తామన్న రేవంత్‌రెడ్డి.. ఏడు నెలలు గడిచినా ఒక్క బెల్ట్ షాపును ముట్టుకోలేదు. మద్యం అమ్మకాలపై ఎలాంటి నియంత్రణ విధించలేదు. ఎంత తాగితే అంత తాగించండి అన్నట్లుగా సైలెంట్‌గా ఉండిపోయారు. వేసవిలో బీర్ల కొరత తీర్చేందుకు కొత్త బీర్ల తయారీ కంపెనీలకు అనుమతులు కూడా ఇచ్చారు. ఇలా మద్యపానాన్ని తనవంతుగా ప్రోత్సహిస్తోంది కాంగ్రెస్ సర్కార్. రోజురోజుకు లిక్కర్ అమ్మకాలు జోరుగా పెరిగిపోతున్నాయి. అయితే ధర ఎంత ఉన్నా అమ్మకాలు మాత్రం ఆగవు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో బీర్ల ధరలు పెంచాలనే ఆలోచేన చేస్తున్నట్లు తెలుస్తోంది.బ్రూవరీలు ప్రస్తుతం బీర్ల ధరలు గిట్టుబాటు కావడం లేదని ప్రభుత్వానికి విన్నవించాయి. 10 నుంచి 12 శాతం ఎంచాలని ప్రతిపాదించాయి. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో బీర్ల అమ్మకాలు కూడా తగ్గాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపునకు ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం అన్నట్లుగా బ్రూవరీలు ఎదురు చూస్తున్నాయి.ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఆరు బ్రూవరీల్లో ఏటా 68 కోట్ల లీటర్ల బీరు తయారు చేస్తున్నాయి. ఆ బీరును తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కొనుగోలుచేసి.. మద్యం దుకాణాలకు సరఫరా చేస్తోంది. ఈ నేపథ్యంలో 12 బీర్ల కేసుకుగాను బ్రూవరీలకు బేవరేజెస్ కార్పొరేషన్ రూ.289 చెల్లిస్తోంది. పన్నులన్నీ కలుపుకొని కేసుకు రూ.1,400 చొప్పున రిటైలర్లకు (మద్యం దుకాణాలు) విక్రయిస్తుండగా.. ఇతర ఖర్చులన్నీ కలిపి మద్యం దుకాణాలవారులు కేసు రూ.1,800 చొప్పున విక్రయిస్తున్నారు. అంటే ఒక్కో బీరుకు ప్రభుత్వం బ్రూవరీల నుంచి కేవలం రూ.24.08కి కొనుగోలు చేస్తుంది. మద్యం షాపులకు ఒక్కో బీరును రూ.116.66 ధరకు అమ్ముతుంది. వినియోగదారు నుంచి రూ.150 వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీర్ల డిమాండ్‌కు తగ్గట్టు ప్రభుత్వ ఆర్డర్లపై బ్రూవరీలు బీర్లను ఉత్పత్తి చేస్తాయి.ఇక బీర్ల ధరలపై ప్రభుత్వం, బ్రూవరీలు రెండేళ్లకోసారి ఒప్పందం కుదుర్చుకుంటాయి. గడువు పూర్తయ్యాక ధరలను సవరిస్తాయి. ప్రతి రెండేళ్లకూ బ్రూవరీలకు చెల్లించే ధరను ప్రభుత్వం దాదాపు 10 శాతం మేర పెంచుతూ ఉంటుంది. చివరిసారిగా 2022 మేలో 6 శాతంచొప్పున రెండుసార్లు పెంచింది. నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈసారి 20?25 శాతం పెంచాలంటూ బ్రూవరీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈ మేర పెంచినట్లయితే ధరలను పెంచాల్సి ఉంటుంది. దీంతో ఈ ప్రభావం మందుబాబుపై పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 10 నుంచి 12 శాతం పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. ధరలు పెంచాలని నిర్ణయిస్తే కేవలం బీర్లపైనే ఉండనుంది. మిగతా వాటి ధరలు అలాగే ఉండనున్నట్లు తెలుస్తోంది


## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 హెల్ప్ లైన్ నంబర్

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించినట్లు చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల సేవల కోసం ఏర్పాటు చేసిన 1912 హెల్ప్ లైన్‌కు విస్తృత ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. 108 తరహాలో విద్యుత్ సంస్థ హెల్ప్ లైన్ సేవలను విస్తృతం చేస్తామన్నారు. గాలి పీల్చుకోవడం ఒక నిమిషం ఆగిపోతే ఎంత ప్రమాదమో విద్యుత్తు స్తంభిస్తే అంతే ప్రమాదంగా ప్రజలు భావిస్తున్నారని.. మారిన కాలానికి అనుగుణంగా విద్యుత్ సిబ్బంది సేవలు పెరగాలని డిప్యూటీ సీఎం సూచించారు.

విద్యుత్ శాఖ సేవా దృక్పథంతో పనిచేస్తుంది.. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పని చేస్తున్నామనే భావన ఉద్యోగుల్లో ఉండాలి. ఆ భావన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మాకు బేషజాలు లేవు.. ఎంత చిన్నవారు సమస్యలు చెప్పిన వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పదోన్నతులు బదిలీలకు సంబంధించిన కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించామని భట్టి విక్రమార్క తెలిపారు.

# సాగర్ గేట్లన్నీ ఓపెన్..



**హైదరాబాద్/నాగార్జునసాగర్, శుభ తెలంగాణ :** కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టులన్నీ నిండుగా ఉండటంతో వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు వదిలేస్తున్నారు. శుక్రవారం నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తింది. ప్రాజెక్టులోకి 3,74,304 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా.. మొత్తం 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుదుత్పత్తి, కుడి, ఎడమ కాల్వలు, అన్ని మార్గాల ద్వారా జలాశయం నుంచి మొత్తం 4,02,098 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. ఎగువన ఉన్న శ్రీశైలానికి 3,54,761 క్యూసెక్కుల వరద చేరుతోంది. ఇటు ఎగువ గోదావరిలో మహారాష్ట్రలోని జైక్వాడి నుంచి శ్రీపాద ఎల్లంపల్లి దాకా ప్రాజెక్టులకు నాలుగు అంకెల వరదే కొనసాగుతోంది. 102.732 టీఎంసీల సామర్థ్యమున్న జైక్వాడిలో ప్రస్తుతం 45.45 టీఎంసీలే ఉండగా.. ప్రస్తుతం ప్రాజెక్టుకు 8,044 క్యూసెక్కుల వరద వస్తోంది. మంజీరా నదిపై ఉన్న సింగూరుకు 1,445 క్యూసెక్కులు, నిజాంసాగర్‌కు 400 క్యూసెక్కులు, ప్రధాన గోదావరిపై ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు 6,150 క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టుకు 6,150 క్యూసెక్కులు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 8,816 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ఇక దిగువ గోదావరిలో ఉన్న మేడిగడ్డ (ప్రాణహిత)కు 2,99,850 క్యూసెక్కులు, సమ్మక్కసాగర్‌కు 5,86,400 క్యూసెక్కులు, సీతమ్మసాగర్ (దుమ్ముగూడెం)కు 7,20,426 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. వచ్చిన వరద వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. ఎగువ గోదావరిలో వరద లేక జలాశయాలన్నీ అంతంత మాత్రమే నిల్వలు కలిగి ఉండగా.. దిగువ గోదావరిలో భారీ వరదలు రావడంతో ఆ నీటిని ఒడిసి పట్టే అవకాశాలు లేక భారీగా సముద్రంలో కలసిపోతోంది. జూన్ 1 వాటర్ ఇయర్ ప్రారంభమైన నాటి నుంచి శుక్రవారం దాకా 1,741 టీఎంసీల వరద సముద్రంలో కలిసింది. గోదావరిలో చివరిదైన ధవళేశ్వరం బ్యారేజీకి శుక్రవారం 5,68,946 క్యూసెక్కులు రాగా.. 5,67,131 క్యూసెక్కులు సముద్రంలోకి వదిలేశారు. ఇక కృష్ణా బేసిన్‌లో ఎగువన ఆల్మట్టి, ఉజ్జయిని నుంచి చివరిలో ఉన్న ప్రకాశం బ్యారేజీ దాకా అన్నీ నిండు కుండలా ఉన్నాయి. దాంతో ప్రాజెక్టుల్లోకి వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు వదిలేయాల్సిన పరిస్థితి. కృష్ణాలో ఇప్పటిదాకా 15.04 టీఎంసీలు సముద్రంలో కలిశాయి. శుక్రవారం ప్రకాశం బ్యారేజీకి 3.05లక్షల క్యూసెక్కుల వరద రాగా.. వచ్చింది వచ్చినట్లే వదిలేశారు.

# హసీనాకు పట్టిన గతే మోదీకి కూడా

## భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్.....

**(శుభ తెలంగాణ /హైదరాబాద్ )** భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్, భారత ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేశారు.ఆయన మాట్లాడుతూ,బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జరిగిన పరిస్థితే త్వరలో మోదీకి కూడా ఎదురవుతుందని హెచ్చరించారు.మోడీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని,అధికారం ఉందని నియంతృత్వ పద్ధతిలో వ్యవహరిస్తే ప్రజలు ఆగ్రహానికి గురి కాక తప్పదని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను గౌరవించి పాలించాలి.మోదీ ప్రభుత్వం తమ విధానాలను నిర్బంధంగా అమలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు.ఈ విధానం ప్రజలలో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోందని, ఒకరోజు ఈ అసంతృప్తి భారీ వ్యతిరేకతగా మారి మోదీని భారీ దెబ్బతీస్తుందని ఆయన పేర్కొన్నారు.శ్రీలంక, బంగ్లాదేశ్ ఉదాహరణలు,ఇటీవల శ్రీలంక మరియు బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాలను ప్రస్తావిస్తూ, ప్రజల అసంతృప్తికి కారణంగా ప్రభుత్వాలు ఎలా కూలిపోయాయో గుర్తుచేశారు.శ్రీలంకలో ఉన్నతాధికారుల అనవసర




ఖర్చులు,దుర్వినియోగం,ఆర్థిక సంక్షోభం కారణంగా దేశంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది.ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని.ఈ అసంతృప్తి ప్రభుత్వ కూల్చివేతకు దారితీసిందని అన్నారు.అలాగే,బంగ్లాదేశ్‌లో కూడా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ప్రజా వ్యతిరేకత ఎదురవడంతో ఆమె ప్రభుత్వానికి పెద్ద సంక్షోభం ఎదురైంది.ఈ ఉదంతాలు, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకపోతే ఎటువంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చుని తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ హెచ్చరించారు.మోదీ ప్రభుత్వంపై వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతోంది. ఆయన ప్రత్యేకంగా రైతుల ఆందోళనలు, మైనార్టీలపై జరుగుతున్న వివక్ష, ఆర్థిక అసమానతలు వంటి అంశాలను ప్రస్తావించారు.ఈ అంశాలు ప్రజలలో అసంతృప్తిని పెంచుతున్నాయని, ఇది చివరికి ప్రభుత్వానికి హాని కలిగించే పరిణామాలను సృష్టించవచ్చుని మహేందర్ అభిప్రాయపడ్డారు.అలాగే మోదీపై విపరీతమైన వ్యతిరేకత ఏర్పడుతుందని.మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలకు తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.ప్రజలు తమ హక్కుల కోసం పోరాడాలని,ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడైతే ప్రజలు అణచివేతకు గురవుతున్నారో, అక్కడ భీమ్ ఆర్మీ భవిష్యత్‌లో కూడా నిలబడి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ విజయసారథి

# మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం: మేడ్చల్‌లో సన్నాహక సమావేశం

**(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఈ నెల 13న ఢిల్లీ నుండి హైదరాబాదుకు వస్తున్న ఎస్సీ వర్గీకరణ విజయసారథి మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం తెలిపేందుకు విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని మేడ్చెల్ జిల్లా సన్నాహక సమావేశం సూరారం అంబేద్కర్ భవనంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ హాజరై, ఎస్సీ వర్గీకరణ కోసం ముప్పై ఏళ్లుగా పోరాటం చేసి,మాదిగ జాతి చిరకాల లక్ష్యమైన వర్గీకరణను సాధించిన సందర్భంగా,మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం అందించాలని పిలుపునిచ్చారు.సభా అధ్యక్షులుగా కేశపగ రాంచందర్ మాదిగ ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైకె విశ్వనాథ్ మాదిగ (ఎం ఎస్ పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు),గోవిందు నరేష్ మాదిగ (ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు),మేకల నగేష్ మాదిగ,బూరు రవి మాదిగ,దప్పు రామస్వామి మాదిగ, ఎర్రోళ్ల బాబు మాదిగ,తోకల చిరంజీవి మాదిగ,ముక్కెర్ల లాలయ్య మాదిగ,కోలేపాక వెంకట్,సిలువరు శ్రీనివాస్ మాదిగ,జోగు వెంకట్,రసమళ్ళ యాదగిరి,సలోమి, బచ్చలకూర స్వామి, వల్లూరు బాబు మాదిగ,పి గణేష్,పి నరేష్, దూలపల్లి శ్రావణ్ మాదిగ,ఎర్రోళ్ల నర్సింగ్,దీపు మాదిగ,అనిల్ మాదిగ సహా అనేక నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర,జాతీయ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.వారు అందరూ మంద కృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించాలని, సమష్టిగా కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# ఆరోగ్యం, పరిశుభ్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి...






**-సిడిఏంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సన్**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిడిఏంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సన్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం సిడిఏంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సన్ తో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు సంఘం లక్ష్మీబాయి పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని... విద్యార్థుల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే కుక్కల బెడదపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.






**శంకర్ పల్లి జెడ్పి బాలికల పాఠశాల విద్యార్థులకు అవగాహన.**

**చేవెళ్ల , శుభ తెలంగాణ:** డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని శంకర్ పల్లి మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛదనం– పచ్చదనం లో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలకు జ్వరం వస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్ల ముందర వెనక నీళ్లు నిలవకుండా చూసుకోవాలన్నారు. కాగా సీజనల్ వ్యాధులను నివారించడానికి నివారణ చర్యలపై ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఐ ఈ సి అవగాహన ప్రచారాన్ని నిర్వహించారు. ఆయిల్ బాల్ తగినంత సంఖ్యలో తయారుచేసి దోమలను వృద్ధిని నిరోధించడానికి నిలిచిపోయిన నేటి గుండెల్లో విడుదల చేశారు. యాంటీ లార్వా రసాయనాలు పిచికారి చేశారు. మున్సిపల్ వార్డులలో ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ అంజన్ కుమార్, ఆసుపత్రి డాక్టర్ రేవతి రెడ్డి, ప్రశాంతి, కౌన్సిల్ సభ్యులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, కో ఆప్షన్ సభ్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి పై అక్రమ కేసు




**(శుభ తెలంగాణ/హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 1వ తేదీన రాత్రి అమరవీరుల క్యాండిల్ ర్యాలీ నిర్వహించినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి పై సైఫాబాద్ పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేసినట్లు ఆయన ఆరోపించారు.గురువారం నాంపల్లి కోర్టుకు హాజరైన శ్రీనివాస్ రెడ్డి,తన న్యాయవాది జక్కుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మీడియాకు వివరణ ఇచ్చారు.ఈ ర్యాలీకి సంబంధించి పోలీస్ కమిషనర్ నుంచి పర్మిషన్ పొందినప్పటికీ,కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా తనపై ఈ కేసు పెట్టిందని పేర్కొన్నారు.

## ఘనంగా ఎస్ఆర్సీ 5వ వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి**




**(కాప్రా/శుభ తెలంగాణ)** సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ (ఎస్ఆర్సీ) 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,ఎస్ఆర్సీ వ్యవస్థాపకులు మరియు సీఈఓ తన్నీరు శ్రీహరి,యువకునిగా సంస్థను ప్రారంభించి, కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు. నేటి తరం యువతకు స్టార్టప్ సంస్థలను స్థాపించాలనే ఆలోచన కలగాలంటే, శ్రీహరి మార్గదర్శకులుగా ఉంటారని ప్రశంసించారు.పరమేశ్వర్ రెడ్డి,విద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా,స్టార్టప్ కంపెనీలు,స్వయం ఉపాధి సంస్థలను స్థాపించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ,ఎస్ఆర్సీ సీఈఓ తన్నీరు శ్రీహరి స్థానిక విద్యావంతులతో కలిసి సంస్థను స్థాపించి,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం స్ఫూర్తిదాయకమని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ కెశెట్టి,సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, భూపాల్ రెడ్డి,విఠల్ నాయక్,లింగం, రాకేష్ యాదవ్,జి.సత్యనారాయణ,బి.శివరామ కృష్ణ,భద్రగామా నర్సింహా,బాలయ్య,జి.అరుణ్ కిరణ్,సుధాకర్,రాకేష్,కనకరాజు,హరి, కృష,శ్రీకాంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పోలీస్ స్టేషన్లో న్యాయవాద దంపతులపై దాడి....

**రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల భారీ ఆందోళనలు ......**



**(హైదరాబాద్ /శుభ తెలంగాణ)** జనగామ పోలీస్ స్టేషన్లో న్యాయ సహాయం కోసం వెళ్లిన న్యాయవాద దంపతులు గద్దల అమృత రావు మరియు కవితలపై స్టేషన్ ఇన్స్పెక్టర్ రఘుపతి మరియు అతని సిబ్బంది దాడి జరిపారు.ఈ అమానుష చర్యపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.దీని నిరసనగా గురువారం నాడు రాష్ట్రంలోని పలు న్యాయస్థానాల్లో న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు.నాంపల్లి క్రిమినల్ కోర్టులో కూడా న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా, న్యాయవాద ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి మరియు నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రాజ్ వర్ధన్ రెడ్డి,అసోషియేషన్ కార్యదర్శి సి.వి.శ్రీనాథ్ మాట్లాడుతూ,రాష్ట్రంలో న్యాయవాదులపై నిరంతరాయంగా జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు.సామాన్య ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్న న్యాయవాదులపై పోలీసులే దాడులు చేయడం అనైతికమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని, న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని,వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎం.రమేష్,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి తిరుపతి వర్మ,మాజీ ప్రధాన కార్యదర్శులు బాల్ రాజ్,షావుకారు శ్రీను,కోశాధికారి లడ్డా,చింతల కృష్ణ,జక్కుల లక్ష్మణ్ మరియు సౌత్ ఇండియా అడ్వకేట్ జాక్ అధ్యక్షుడు నాగేందర్,గంప వెంకటేశం,అమర్ గుప్త,రఘు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## భూత వైద్యులను మూఢనమ్మకాలను నమ్మకూడదు

**చేవెళ్ల , శుభ తెలంగాణ:** భూత వైద్యులను మూఢనమ్మకాలను నమ్మకూడదని గద్వాల జిల్లా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంత అమ్మ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల చే మానసిక రోగులకు, ఆసుపత్రికి వచ్చే రోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో బాణమతుల పేరుతో భూత వైద్యులు, నాటువైద్యులు పేద ప్రజలను నమ్మిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఎవరు కూడా నాటు వైద్యాలు నమ్మకూడదని సూచించారు.


# తడి పొడి చెత్తను వేరు చేసేలా మీ తల్లితండ్రులను ఒప్పించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, శుభ తెలంగాణ :** బోజనానికి ముందు తప్పక చేతులు కడ్డుకోవాలి.ఆగస్టు 15 లోగా ప్రభుత్వ పాఠశాల పిల్లలకు 3 జతల సాక్సులు, 1 జత షూ అందిస్తాం.పిల్లలకు ఈకో క్లబ్ మరియు మాస్టర్ ట్రైనర్లతో అవగాహన కల్పించాలి.ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కు పూర్తిగా దూరంగా ఉండాలి తడి పొడి చెత్తను వేరు వేరుగా చెత్తబుట్టలలో వేసేలా పిల్లలు వారి తల్లి తండ్రులను ఒప్పించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, పిల్లలకు తరగతి గదిలో పుస్తకాలలోని పాటలతో పాటు, స్వచ్ఛదనం పచ్చదనం, కుక్కలు మరియు కోతులతో ఎలా జాగ్రత్తగా వ్యవహరించాలి వంటి విషయాలపై ఈకో క్లబ్ మరియు మాస్టర్ ట్రైనర్లతో అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లందరూ బోజనానికి ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే రోడ్లపై కనబడే పానీపూరి తదితర చిరుతిళ్లను దూరంగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పిల్లలు పాదరక్షలు లేకుండా ఆరుబయట సంచరించ కూడదని, వేడిచేసి చల్లార్చిన శుద్ధమైన నీటిని మాత్రమే తాగాలని. ప్రతి శుక్ర, మంగళ వారాల్లో చేపట్టే ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం లో పాల్గొని నిల్వ ఉండే నీటిని తొలగించాలన్నారు. జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు సంభవించకుండా పకడ్బందీగా ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలకు నట్టల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్లాసులు, మాంసం, కూరగాయలు తదితరాలకు కొరకు ఒకసారి వాడి పడిపడేసే ప్లాస్టిక్ దూరంగా ఉండాలని, ఐ క్యారీ - ఐ కేర్ నినాదంతో ప్లాస్టిక్ కు ప్రత్యానామంగా జూట్ లేదా చేతి సంచులు, స్టిల్ లేదా కాపర్ మంచినీటి బాటిళ్లు, మాంసం కొరకు డబ్బాలను వినియోగించాలని తెలిపారు. విధి కుక్కలతో ఐ-కాంటాక్ట్ చేయకుండా, సాధ్యమైనంతగా దూరంగా ఉండేలా చూసుకోవాల, ఆ దిశగా పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కుక్కలు, కోతులతో ఏ విధంగా వ్యవహరించాలనే విషయాలపై ప్రత్యేక అవ గాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అనంతరం పిల్లలకు పెన్నులను అందించి, పలు పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించారు. చివరగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందే రాధిక, ఆర్ డి ఓ రమేష్ బాబు, తహసీల్దార్ కనకయ్య, మున్సిపల్ సమ్మయ్య, వేణుగోపాల్, పాఠశాల ప్రదానోపాద్యాయలు, సిబ్బంది పాల్గోన్నారు.

# రాంగ్‌సైడ్‌తో ఇక చిక్కులే



**హైదరాబాద్, శుభ తెలంగాణ :** హైదరాబాద్‌లో ఎంత కఠినంగా ట్రాఫిక్ రూల్స్ అమలు చేస్తున్నా రోజూ ఏదో చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. సక్రమంగా వెళ్లే వారితో ఎలాంటి సమస్యలు ఉండటం లేదు. కానీ తక్కువ దూరమే కదా అని రాంగ్ రూట్‌లో వెళ్లేవారితో, నిమిషాలు కూడా సిగ్నల్ వద్ద ఆగలేని వారితోనే సమస్య వచ్చి పడుతోంది. ఇలాంటి వారిని నియంత్రించేందుకు చట్టానికి మరింత పదును పెడుతున్నారు హైదరాబాద్ పోలీసులు. కొందరికి యూ టర్న్ వరకు వెళ్లడానికి కొందరు ఇష్టపెట్టుకోరు. కొద్ది దూరమే కదా అని రాంగ్ రూట్‌లో వెళ్తుంటారు. అలాంటి వారు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఇలాంటి వారితో జరిగే ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. అందుకే వీరిని నియంత్రించేందుకు పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. ఇకపై యూ టర్న్ తీసుకోకుండా రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని చెబుతున్నారు. రాంగ్ రూట్‌లో వెళ్తూ ప్రమాదానికి కారణమైతే ఎఫ్ఐర్ నమోదు చేసి వారిని కోర్టులో హాజరుపరిచే ప్రక్రియ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మే నుంచే అమల్లో ఉంది. దీన్ని మిగతా కమిషనరేట్ పరిధిలో కూడా అమలు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. సైబరాబాద్ పరిధిలో నెలరోజుల్లోనే రెండు వందల మందికిపైగా వాహనదారులపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. అంటే ఎంత మంది ఇలా రాంగ్ రూట్‌లో వెళ్తున్నారో అర్థమవుతుందని పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ర్యాష్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ ప్రధాన కారణంగా పోలీసులు గుర్తించి ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. వీటి కారణంగానే మూడు కమిషనరేట్ పరిధిలో రోజూ పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో ఒకరిద్దరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. మూడు కమిషనరేట్ పరిధిలో బుధవారం స్పెషల్ డ్రైవ్ చేపడితే భారీగా వాహనదారులు పట్టుబడ్డారు. ఇందులో దాదాపు ఏడు వందల మంది వరకు రాంగ్ రూట్‌లో వస్తూ పోలీసులకు చిక్కారు. వీరిలో టూ వీలర్స్ డ్రైవ్ చేసే వాళ్లే ఎక్కువ మంది ఉన్నారు. ఇలాంటి వారి వల్లే ఈ ఏడాది ఇప్పటి వరకు వందల ప్రమాదాలు జరిగాయని అందులో వందమందికిపైగా గాయపడగా.. ఒకరు చనిపోయినట్టు పోలీసులు రికార్డులు చెబుతున్నాయి. ఇలా రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో ప్రజల ప్రాణాలు హరిస్తున్న వారిని గుర్తించేందుకు పోలీసులు సడెన్‌గా డ్రైవ్‌లు చేపట్టడంతోపాటు చాలా ప్రాంతాల్లో ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న దాదాపు 125 ప్రాంతాల్లో అత్యాధునిక కెమెరాలతో నిఘా పెట్టారు. వీటి ఫుటేజ్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఎవరైనా రూల్స్ అతిక్రమిస్తే కచ్చితంగా వారిపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేస్తామని హెచ్చరిస్తున్నారు

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత**

**కోరుట్ల , శుభ తెలంగాణ:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఆని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత- గంగాధర్ సూచించారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం -పచ్చదనం గొప్ప కార్యక్రమమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.దీనిలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటింటికి తిరిగి కూలర్లు ఉపయోగంలో లేని కుండీలలో నిలువైన నీటిని వారు తొలగించారు.. కుక్కలపై ప్రజలకు అవగా హన కల్పిస్తూ పెంపుడు కుక్కలకు తప్పకుండా టీకాలు వేయించాలని కోరారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో అశుభ్రమైన వస్తువులలో నిల్వ ఉన్న నీరు ఉన్న తొలగించి ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా మీ ఇంటి ముందుకు వచ్చిన మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చూసుకోవాలన్నారు.. దోమల ద్వారా డెంగ్యూ,మలేరియా,వంటి విషపూరి తమైన జరాలు వస్తాయని అలాంటివి రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు

# వేణు స్వామి మరో బాంబు



**హైదరాబాద్, శుభ తెలంగాణ :** అక్కినేని నాగ చైతన్య అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. అలాగే, ఆయన కుటుంబ సభ్యులతో పాటు చిత్ర పరిశ్రమలో సన్నిహితులు, శ్రేయోభిలాషులు కూడా! శోభితా ధూళిపాళతో గురువారం ఉదయం నాగ చైతన్య ఎంగేజ్మెంట్ జరగడంతో అందరూ హ్యాపీ! ఆ సంతోషం మీద నీళ్లు చల్లుతూ ఫేమస్ ఆస్ట్రాలజర్ వేణు స్వామి బాంబు పేల్చారు. కొత్త జంటను అప్పుడే టార్గెట్ చేశాడు. ఎంగేజ్మెంట్ జరిగి కొన్ని గంటలు కూడా కాలేదు. ఉంగరాలు ఇలా మార్చుకున్నారో? లేదో? వేణు స్వామి అలా ఊడి పడ్డారు. వాళ్లిద్దరి మ్యారీడ్ లైఫ్ గురించి చెబుతానని తెలిపారు."నాగ చైతన్య, శోభితా ధూళిపాళ వైవాహిక జీవితం మీద సంచలనాత్మకమైన జాతక పరమైన విశ్లేషణ రేపు" - ఇదీ వేణు స్వామి తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంటులో షేర్ చేసిన స్టోరీ. అది చూసిన కొందరు కాబోయే కొత్త జంటను ఆయన అప్పుడే టార్గెట్ చేశారని కామెంట్ చేస్తున్నారు. వేణు స్వామి చెప్పేది నిజమా? అబద్ధమా? ఆయన విశ్లేషణలు నిజం అవుతాయా? లేదా? అనేది పక్కన పెడితే... ఆయన పాపులర్ కావడానికి కారణం నాగ చైతన్య మొదటి వివాహం. సమంత, చైతన్య జంట బావుందని, వాళ్లిద్దరూ ఆదర్శ దంపతులు అని ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్న సమయంలో "చై సామ్ విడాకులు తీసుకుంటారు" అని బాంబు పేల్చారు వేణు స్వామి. ఆ తర్వాత ఆయన చెప్పింది నిజం కావడంతో తాను చెప్పేది 100 పర్సెంట్ జరుగుతుందని పబ్లిసిటీ చేసుకున్నారు.వేణు స్వామి చెప్పినవి కొన్ని జరగలేదు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కెసిఆర్ నేతృత్వంలో భారతీయ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అలాగే, ఏపీలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు అధికారం చేపడతారని కూడా చెప్పారు. ఎన్నికలకు ముందు ఆయన చెప్పినవి జరగలేదు. దాంతో నెటిజనులు ట్రోల్ చేశారు. రెబల్ స్టార్ ప్రభాస్ సినిమాల ఫలితాల గురించి ఆయన చెప్పిన మాటలు అయితే అభిమానులకు ఆగ్రహం తెప్పించాయి. 'రాధే శ్యామ్', 'ఆదిపురుష్' ఫ్లాప్స్ కావడంతో అప్పుడు మౌనంగా ఉన్నారు. 'సలార్', 'కల్కి 2898 ఏడీ' విడుదల తర్వాత ఊరుకోలేదు. వసూళ్ల లెక్కలతో విరుచుకుపడ్డారు. ఏపీ ఫలితాల తర్వాత తాను జాతకాలు చెప్పడానికి దూరంగా ఉంటానని వేణు స్వామి తెలిపారు. కట్ చేస్తే... నాగ చైతన్య నిశ్చితార్థం తర్వాత బయటకు వచ్చారు. మధ్యలో కొన్ని కొన్ని అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ... చైతూ ఎంగేజ్మెంట్ మీద ఏం చెబుతారో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఆర్మ్డ్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేసిన సిపి..



**రామగుండం , శుభ తెలంగాణ:** క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్రా మగుండము పోలీస్ కమిషనరేట్ లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వర్షాకాల సమయంలో విధినిర్వహణలో భాగంగా వెసుకోవడానికి పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం లో భాగంగా వచ్చిన రెయిన్ కొట్స్ ను ఆర్మ్డ్ సిబ్బందికి ఈ రోజు సిపి పోలీస్ కార్యాలయంలో రామగుండము పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐజి, అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో రెయిన్ కోట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వహించాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, కన్న మధు , మల్లేషం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో సమస్యలు.

**అవకతవకలపై చర్యలు : టెస్కాబ్ ఎండీ బి. గోపి..**

**హైదరాబాద్ , శుభ తెలంగాణ :** పంట రుణమాఫీ పథకం అమలు సమయంలో 30వేల రైతుల ఖాతాల్లో సమస్యలు గుర్తించామని టెస్కాబ్, తెలంగాణ స్టేట్ కో- అపరేటివ్ అపెక్స్ బ్యాంకు, ఎండీ డాక్టర్ బి. గోపి తెలిపారు.లోన్ అకౌంట్ మనుగడలో లేకపోవడం, ఆధార్ మ్యాపింగ్ కాకపోవటం, బ్యాంకు ఖాతా- ఆధార్ వివరాలకు పోలికలేకపోవటం లాంటి సమస్యలున్నాయని వివరించారు. ఈ మేరకు రైతుల నుంచి ఫిర్యాదులు కూడా వచ్చాయని ఒక ప్రకటన విడుదల చేశారు.తొలి విడతలో రూ. 900 కోట్లు, రెండో విడతలో రూ. 678 కోట్లు... టెస్కాబ్‌కు రుణమాఫీ వచ్చిందని తెలిపారు. 9 డీసీసీబీలు, 376 శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో అర్హుల జాబితాలు ప్రదర్శించినట్లు చెప్పారు. సంబంధిత డీసీసీబీల నుంచి ఆధార్ జాబితాను తీసుకొని సవరణ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 157 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో 3,982 ఖాతాలకు సంబంధించిన పంట రుణాలు మాఫీకాకపోవటానికి బాధ్యులైన కార్యదర్శులపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత**



**కోరుట్ల , శుభ తెలంగాణ:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఆని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత- గంగాధర్ సూచిం చారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం -పచ్చదనం గొప్ప కార్యక్రమమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.దీనిలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటింటికి తిరిగి కూలర్లు ఉపయోగంలో లేని కుండీలలో నిలువైన నీటిని వారు తొలగించారు.. కుక్కలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పెంపుడు కుక్కలకు తప్పకుండా టీకాలు వేయించాలని కోరారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని ఇంటి పరిసరాలలో అశుభ్రమైన వస్తువులలో నిల్వ ఉన్న నీరు ఉన్న తొలగించి ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా మీ ఇంటి ముందుకు వచ్చిన మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చూసుకోవాలన్నారు.. దోమల ద్వారా డెంగ్యూ,మలేరియా,వంటి విషపూరితమైన జరాలు వస్తాయని అలాంటివి రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు వార్డు ఇంచార్జ్ జగ్గల రమేష్, రామస్వామి, ఆర్పి వనిత,అంగన్వాడీ టీచర్ హిమగిరి, ఏఎన్ఎం రజిత, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## తల్లి పాలతోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

**ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు ఎం.రోజా**




**జగిత్యాల, శుభ తెలంగాణ :** తల్లి పాలతోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం అని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు ఎం.రోజా తెలిపారు. స్థానిక ప్రభుత్వం మహిళ డిగ్రీ కళాశాల జగిత్యా లలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సి పల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ తల్లిపాలతోనే శిశువు ఆరోగ్యంగా పెరుగుతుందని అందువల్ల విద్యార్థులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని తద్వారా భవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో తోడ్పడాలని చెప్పారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ రోజా మాట్లాడుతూ 1992 నుండి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం ఆరంభమై, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా120 దేశాల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తూ స్త్రీలలో అవగాహన కల్పిస్తున్నాయని చెప్పారు. తల్లిపాలతో శిశువుకు రోగనిరోధకత శక్తి మెదడు పెరుగుదల ఏర్పడి తద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మొదటి మూడు రోజులలో వచ్చే పసుపు రంగు ముర్రుపాలలో అనేక ప్రతిరక్షక కణాలు (ఆంటీ బాడీస్) ఉంటాయని వాటివల్ల సహజ నిరోధకత ఏర్పడి తద్వారా శిశువు అనేక ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటుందని వివరించారు. శిశువుకు పాలు ఇవ్వటం ద్వారా తల్లి కూడా బ్రెస్ట్ క్యాన్సర్, ఒవేరియన్ క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ సంగీతారాణి, డాక్టర్ జి శ్రీలత, డి సుజాత, అధ్యాపకులు డాక్టర్లు వాసవి, నీరజ, ప్రమోద్ కుమార్, వరప్రసాద్ రామచంద్రం, జమున తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు ఆరోగ్యపరమైన వివిధ సమస్యలు గూర్చి తెలుపగా వాటన్నిటికీ డాక్టర్ రోజా వివరించి వారిలో అవగాహన కల్పించారు.

# డార్క్ సర్కిల్స్ మాయం అవ్వాలా!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలా మంది డార్క్ సర్కిల్స్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో ఈ సమస్య ఇది ప్రధాన సమస్యగా మారిపోయింది. అయితే ఈ డార్క్ సర్కిల్స్ ని తగ్గించుకోవడానికి చాలా మంది అనేక రకాల చిట్కాలను బ్యూటీ ప్రోడక్ట్ లను ఉపయోగిస్తూ ఉంటారు. ఈ డార్క్ సర్కిల్స్ రావడానికి చాలా కారణాలు ఉంటాయి. నిద్ర సరిగ్గా లేకపోవడం, ఎక్కువ సమయం కంప్యూటర్, ఫోన్ చూడటం, టీవీ ఎక్కువగా చూడటం, ఎక్కువ ఒత్తిడికి గురికావడం, పోషకాహార లోపం కారణంగా కంటి కింద వలయాలు వస్తాయి. డార్క్ సర్కిల్స్ కారణంగా ముఖం అందవిహీనంగా మారుతుంది. అలాంటప్పుడు కొన్ని హెూమ్ రెమెడీస్ ని ఉపయోగించి ఆ సమస్య నుంచి బయటపడవచ్చని చెబుతున్నారు. అయితే కొన్ని పద్దతులను ఫాలో అయితే ఒక్కరోజుల్లో ఈ డార్క్ సర్కిల్స్ ను తగ్గించుకోవచ్చుట. అది ఎలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి వల్ల చాలా మందికి కళ్ల చుట్టూ డార్క్ సర్కిల్స్ వస్తున్నాయి. ఒక్క ఒత్తిడి వల్లే కాదు నిద్రలేమి, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను ఎక్కువగా చూడటం వల్ల నల్లటి వలయాలు ఏర్పడుతూ ఉంటాయి. ఒక్కరోజులో డార్క్ సర్కిల్స్ ను తగ్గించడానికి టమాటా, నిమ్మకాయ చాలా ఎఫెక్టీవ్ గా పనిచేస్తుంది. ఇందుకోసం ముందుగా ఒక గిన్నెను తీసుకుని అందులో టమాటా జ్యూస్ అందులో కొన్ని చుక్కల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని కాటన్ సహాయంతో నల్లటి వలయాలపై అప్లై చేయాలి. ఇలా అప్లై చేసిన ఈ మిశ్రమాన్ని డార్క్ సర్కిల్స్ కు పెట్టిన తర్వాత 10-15 నిమిషాలు అలాగే ఉంచాలి. ఆ తర్వాత సాధారణ నీటితో కళ్లను శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కేవలం ఒక్క రోజులోనే తేడా కనిపిస్తుంది. అలాగే కీరదోసకాయ మన ఆరోగ్యానికే కాదు అందానికి కూడా ఉపయోగపడుతుంది. దీన్ని డార్క్ సర్కిల్స్ ను తగ్గించుకోవడానికి కూడా ఉపయోగిచచ్చు. ఇందులో ఉండే గుణాలు కళ్ల కింద నల్లటి వలయాలను ఈజీగా తగ్గిస్తాయి. డార్క్ సర్కిల్స్ మాయం అవ్వాలి అంటే డార్క్ సర్కిల్స్ ను పోగొట్టడానికి సగం కీరదోసకాయను తీసుకుని సన్నగా తురుముకోవాలి. ఇప్పుడు దీన్ని డార్క్ సర్కిల్స్ మీద అప్లై చేయాలి. కావాలనుకుంటే కీరదోసకాయ ముక్కలను నేరుగా కూడా కళ్లపై పెట్టవచ్చు. కీరదోసకాయను ఉపయోగించడం వల్ల డార్క్ సర్కిల్స్ క్రమంగా తగ్గుతాయి. దీన్ని రోజూ ఉపయోగించడం ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే డార్క్ సర్కిల్స్ ను తగ్గించుకోవడానికి మీరు కలబంద గుజ్జును కూడా ఉపయోగించవచ్చు. ఇందుకోసం కలబంద జెల్ ను తీసుకుని కళ్ల కింద అప్లై చేయాలి. దీన్ని రాత్రిపూట పెట్టుకోవడం వల్ల మంచి

# నెలకు రెండుసార్లు పీరియడ్స్ అవుతున్నాయా?



ప్రతి అమ్మాయి జీవితంలో పీరియడ్స్ అనేది సర్వ సాధారణం. ఈ ప్రక్రియ 13 లేదా 14 ఏళ్లకు ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ప్రతి 24 నుంచి 38 రోజులకు ఒకసారి పీరియడ్స్ వస్తుంటాయి.అయితే ఒక్కోసారి నెలలో రెండు పీరియడ్స్ వస్తుంటాయి. ఇలా అకస్మాత్తుగా నెలకు రెండుసార్లు రుతుక్రమం ఎందుకు వస్తుందో తెలియక ఆందోళన చెందుతుంటారు. మరి అలాంటి సమస్య తరచుగా సంభవిస్తే ఏం చేయాలి? ఎలా నివారణ పొందాలి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. నెలలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పీరియడ్స్ రావడాన్ని 'సక్రమంగా లేని రుతుక్రమం' అని అంటారు. కానీ ఈ రకమైన సమస్య చాలా అరుదుగా ఉంటుంది. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది అమ్మాయిలు పీసీఓడీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. దీని కారణంగానే, నెలకు రెండుసార్లు పీరియడ్స్ వస్తుంటాయి. అరుదుగా వస్తే పెద్దగా ప్రాబ్లం ఉండదు కానీ,.. ఇలాంటి సమస్యలు తరచూ వస్తుంటే మాత్రం ఖచ్చితంగా వైద్యులను సంప్రదించాలి. ఇలా పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం వల్ల ఒవేరియన్ ట్యూమర్, అండాశయ క్యాన్సర్ వచ్చే ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. అయితే చాలా సార్లు, శరీరంలో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ సమతుల్యత కోల్పోతుంది. ఒత్తిడి పెరిగినా, ఆహారంలో మార్పు వచ్చినా నెలకు రెండుసార్లు పీరియడ్స్ వస్తుంది. పీసీఓడీ, థైరాయిడ్, ఫ్రై బోయిడ్ సమస్యల కారణంగా కూడా నెలకు రెండుసార్లు పీరియడ్స్ వస్తుంది. మీరు ఈ రకమైన సమస్యతో బాధపడుతుంటే ఈ చిట్కాల ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఉపశమనం పొందే చిట్కాలు.. 1) అల్లం:ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్యకు అల్లం చక్కగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల రుతుచక్రం సాధారణం అవుతుంది. అలాగే పీరియడ్స్ క్రాంప్స్, అధిక రక్తస్రావం, వికారం, అపానవాయువు సమస్యల నుంచి ఉపశమనం కూడా కలిగిస్తుంది. 2) దాల్చిన చెక్క: పీరియడ్స్ సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో దాల్చిన చెక్క ఎంతగానో ఉపయోగపడుతుంది. మీరు %ూజూణ%తో బాధపడుతున్నట్లయితే మీ ఆహారంలో దాల్చిన చెక్కను ఖచ్చితంగా చేర్చుకోవాలి. దీనిని క్రమం తప్పకుండా తినడం వల్ల పీరియడ్స్ సమస్య క్రమంగా తగ్గుతుంది. 3) యాపిల్ సైడర్ వెనిగర్:యాపిల్ సైడర్ వెనిగర్ బ్లడ్ షుగర్ లెవల్స్, హార్మోన్ బ్యాలెన్స్ మెయింటైన్ చేయడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా యాపిల్ సైడర్ వెనిగర్ మిక్స్ చేసి తాగితే మంచి ఫలితం ఉంటుంది. 4) జీలకర్ర:చాలా మంది బరువు తగ్గేందుకు జీలకర్ర వాటర్ తాగుతుంటారు. పీరియడ్స్ సమస్యల నివారణకు కూడా జీలకర్ర నీటిని తాగొచ్చు. ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తాగడం వల్ల రుతుక్రమం ఆరోగ్యం మెరుగుపడుతుంది. 5) పసుపు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థంగా పనిచేస్తుంది. ఇది పీరియడ్స్ సమయంలో శారీరక అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది. అందుకే మీ రోజువారీ ఆహారంలో పసుపును తప్పనిసరిగా తీసుకోవాలి.

# కొబ్బరి నీళ్లు తాగితే బరువు తగ్గుతారా



కొబ్బరి నీళ్లు.. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరు వీటిని ఇష్టపడి తాగుతూ ఉంటారు. కొబ్బరి నీటి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ముఖ్యంగా కొబ్బరి నీళ్లను ఆరోగ్యం బాగోలేనప్పుడు, వేసవికాలంలో ఎక్కువగా తాగుతూ ఉంటారు. ఈ కొబ్బరి నీళ్ళు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.. వీటిని తరచుగా తీసుకొని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. అయితే కొబ్బరి నీళ్లు తాగితే బరువు కూడా తగ్గుతారని మీకు తెలుసా. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం అంటున్నారు వైద్యులు. ఈ విషయం గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం..సాధారణంగా కొబ్బరి నీరు తాగడం వల్ల మన బాడీ హైడ్రెటెడ్ గా ఉంటుంది. అంతేకాకుండా బాడీ ఓవర్ హీట్ అవ్వకుండా దాని నుంచి వచ్చే సమస్యలను కంట్రోల్ చేయడంలోన కొబ్బరి నీరు కీలకంగా పని చేస్తుందని చెబుతున్నారు. బరువు తగ్గడానికి హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా అవసరం. ఎందుకంటే ఇది జీవక్రియను పెంచడానికి, ఆకలిని తగ్గించడానికి సహాయపడుతుందట. కొబ్బరి నీరు అధిక నీటి కంటెంట్ , ఎలక్ట్రోలైట్ కూర్పు కారణంగా హైడ్రేటెడ్ గా ఉండటానికి సహజమైన,, రిఫ్రెష్ మార్గం అని చెప్పాలి. సోడాలు లేదా పండ్ల రసాలు వంటి అనేక ఇతర చక్కెర పానీయాలతో పోలిస్తే, కొబ్బరి నీళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి అధిక కేలరీల పానీయాలకు ప్రత్యామ్నాయంగా కొబ్బరి నీళ్లను ఎంచుకోవడం వల్ల మొత్తం క్యాలరీలను తగ్గించడంలో సహాయపడుతుందట.బరువు తగ్గించే ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని చెబుతున్నారు. అలాగే కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అలాగే ఇవి జీవక్రియ, శక్తి ఉత్పత్తికి తోడ్పడతాయని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్ కంటెంట్ కారణంగా తరచుగా సహజ స్పోర్ట్స్ డ్రింక్‌గా ప్రచారం జరుగుతుంది. వ్యాయామం తర్వాత కొబ్బరి నీళ్లను తీసుకోవడం వల్ల చెమట ద్వారా కోల్పోయిన ఎలక్ట్రోలైట్‌లను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. వేగవంతమైన రికవరీని ప్రోత్సహిస్తుంది, బరువు నిర్వహణకు అవసరమైన స్థిరమైన వ్యాయామ దినచర్యకు మద్దతు ఇస్తుంది.

# ప్రతిరోజు వేడి నీటితో స్నానం చేస్తే..?



మనలో చాలామంది వేడినీటితో స్నానం చేయడానికి ఇష్టపడుతూ ఉంటారు. సీజన్ తో సంబంధం లేకుండా వేసవికాలంలో కూడా వేడి నీటితో స్నానం చేయడానికి ఇష్టపడుతూ ఉంటారు. ఇలా ప్రతిరోజు వేడి నీటితో స్నానం చేస్తూ ఉంటారు. మరి ప్రతిరోజు వేడి నీటితో స్నానం చేయవచ్చా, ఒకవేళ అలా చేస్తే ఏమైనా సమస్యలు వస్తాయా, ఈ విషయం గురించి వైద్యులు ఏమంటున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. వేడి నీటి స్నానం మనల్ని ఎన్నో రోగాలకు దూరంగా ఉంచుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.నిద్రపోవడానికి 90 నిమిషాల ముందు వేడినీటితో స్నానం చేస్తే శరీరం రిలాక్స్ అవుతుందట. అలాగే చర్మం వెచ్చగా మారుతుందట. వేడినీళ్లతో స్నానం చేస్తే ఒత్తిడి తగ్గి మెదడులో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని వైద్యులు చెబుతున్నారు. అదేవిధంగా వేడి నీటి స్నానం కండరాల బిగుతు, శరీర నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి సహాయపడుతుందట. అలాగే కండరాల అలసట నుంచి కూడా వేడినీళ్లు ఉపశమనం కలిగిస్తాయని చెబుతున్నారు. అలాగే హెవీ వ్యాయామం తర్వాత ఒంటి నొప్పులను కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. గోరువెచ్చని నీళ్ళు చర్మానికి మేలు చేస్తాయట. నీటి ఆవిరి చర్మ రంధ్రాలను తెరిచి చర్మం కింద చిక్కుకున్న నూనె ధూళిని బయటికి తొలగిస్తుందని చెబుతున్నారు. వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం తగ్గుతుందట.

# మీకు కూడా బీపీ ఉందా.. వీటికి దూరంగా ఉండాల్సిందే!



ప్రస్తుత రోజుల్లో చిన్న పెద్ద అని తేడా లేకుండా ఎక్కువ శాతం మంది ఇబ్బంది పడుతున్న సమస్యలలో అధిక రక్తపోటు సమస్య కూడా ఒకటి. చాలామంది ఈ విషయాన్ని చాలా చిన్నదిగా భావిస్తుంటారు.కానీ ఈ రక్తపోటును సకాలంలో గుర్తించకపోతే ప్రాణాల మీద కూడా వస్తుందని చెబుతున్నారు. వినడానికి కాస్త ఆశ్చర్యంగా ఉన్న ఇది నిజం. కొన్ని కొన్ని సార్లు ఈ అధిక రక్తపోటు గుండెపోటుకు కూడా కారణం కావచ్చు అని చెబుతున్నారు. అయితే ఈ అధిక రక్తపోటుకు ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఉప్పు ఎక్కువగా తినడం ఊబకాయం ధూమపానం ఒత్తిడి ఇలా అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇవి రక్తపోటును పెంచుతాయి. అలాగే కొన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకుంటే కూడా రక్తపోటు పెరుగుతుందని చెబుతున్నారు. మరి బీపీ ఉన్నవారు ఎలాంటి ఆహార పదార్థాలు తినకూడదో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు కాఫీని తాగకపోవడమే మంచిది. ఎందుకంటే కాఫీలో కెఫిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. కెఫిన్ కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తపోటు అమాంతం పెరుగుతుంది. అందుకే బీపీ పేషెంట్లు కాఫీకి దూరంగా ఉండాలని చెబుతున్నారు. అలాగే అధిక రక్తపోటు ఉన్నవాళ్లు పొరపాటున కూడా ఉప్పును ఎక్కువగా తినకూడదట. ఉప్పును రోజుకు ఆరు గ్రాముల కంటే తక్కువగా తీసుకోవాలట. ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా బీపీ ఉన్నవారు నూనెలో వేయించిన ఫ్రై చేసిన ఆహారాలు చాలా తక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. నూనెలో ఎక్కువగా వేయించిన ఆహార పదార్థాలు రక్తపోటును మరింత పెంచుతాయట. అందుకే రక్తపోటు ఉన్నవారు వీటిని తినకూడదని నిపుణులు చెబుతున్నారు. బయట దొరికే జంక్ ఫుడ్స్ టేస్టీగా ఉన్నప్పటికీ అవి ఆరోగ్యానికి అంత మంచివి కావు. ముఖ్యంగా రక్తపోటు ఉన్నవారు వీటిని తినకపోవడమే మంచిదని చెబుతున్నారు. కాబట్టి రక్తపోటును నియంత్రించడానికి జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. కాగా జంక్ ఫుడ్ లో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. అలాగే అధిక రక్తపోటును నియంత్రించడానికి మీరు ప్రాసెస్ చేసిన మాంసం, మటన్, గొడ్డు మాంసం వంటి రెడ్ మీట్ కు దూరంగా ఉండాలని చెబుతున్నారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరుగుతాయని చెబుతున్నారు. అలాగే గుండె ఆరోగ్యం రిస్క్ లో పడుతుందట. అందుకే వీటికీ వీలైనంతవరకూ దూరంగా ఉండటం మంచిదని చెబుతున్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110